సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం । 28 । ఏప్రిల్ 2024 । పేజీలు : 8



# నేడు హనుమకొండకు కేసీఆర్ రాక

హనుమకొండలో నిర్వహిస్తున్న రోడ్ షోలో పాల్గొననున్న కేసీఆర్

ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ , మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు





2 లో

ఉమ్మడి జిల్లాలో హేమా హేమీలు

వరంగల్, మహబూబాబాద్ లోక సభ స్థానాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పార్టీలు

అభ్యర్థులందరూ ఉద్దండులే గెలుపే ధ్యేయంగా వ్యూహ ప్రతి వ్యూహాలు



# ఎవరో ఆ ఇద్దరు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: నామినేషన్ల పర్వం ముగిసింది. ఇక ప్రచార పర్వం ఊపందుకోనుంది. ఉమ్మడి జిల్లా పరిధిలోకి వచ్చే వరంగల్, మహబూబాబాద్ లోక్ సభ నియోజకవర్గాల్లో ఈ సారి పోటీ చేస్తున్న వారు గెలుపే ధ్యేయంగా వ్యూహ ప్రతి వ్యూహాలు అములు చేస్తున్నారు. ఎవరికి వారే ఎన్నికలను సవాల్ గా తీసుకుంటున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల ఫలితం నాలుగు నెలల పాలనకు రెఫరెండమ్ కానుండగా మిగతా 2లో..

# ఇది ట్రైలర్ మాత్రమే

పేద ప్రజల అభివృద్ధి లో 35 ఎంఎం చూశారు

భగవంతుడి దయ... నాన్న శ్రీపాద రావు ఆశీర్వాదం

కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అండతో మంథని ప్రగతి పథంలోకి తీసుకెళ్తా : మంత్రి శ్రీధర్ బాబు



2 లో

# తెలంగాణలో బిజేపికి ఓటు అడిగే నైతిక హక్కులేదు

బిజేపి అధికారంలో ఉండి తెలంగాణ కు ఒరగ బెట్టింది ఏమి లేదు

కాళేశ్వరం బ్యారేజ్‌లో పిల్లర్లు కుంగిపోవడానికి కేసీఆర్ బాధ్యత వహించాలి

హరీష్ రావు పక్కా డ్రామా మాస్టర్

కడియం కావ్య 7 నియోజకవర్గాల అభివృద్ధి ప్రణాళికను మీ ముందు పెట్టబోతుంది

మాజీ ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

8 లో





# మంత్రిని కలిసిన మేయర్ గుండు సుధారాణి

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ : రాష్ట్ర అటవీ, పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను శనివారం హైదరాబాద్ లోని వారి నివాస గృహంలో వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయా లపై ఇరువురు చర్చించారు.

# ఎవరో ఆ ఇద్దరు

మొదటి పేజీ తరువాయి..

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపి రాబోయే రోజుల్లో రాష్ట్రంలో పాగా వేసేందుకు వీటిని ఎంట్రన్సా భావిస్తుంది. ఇక బీఆర్ఎస్ గత అసెంబ్లీ సెగ్మంట్లలో ఓటమి చవి చూసింది. కాంగ్రెస్ పాలన గారడీలతో సాగుతోందని దాని మెడలు వంచాలంటే మళ్లీ తమనే గెలిపించాలని కోరుతోంది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీల నేతలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాబోయే రోజుల్లో మరింత విస్తృతంగా పర్యటనలు చేయనున్నారు.

### వరంగల్ లో గెలిచేదెవరో....

కాంగ్రెస్ పార్టీ గెలిచిన మెజార్టి స్థానాలలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ఉంది. దీంతో లోక సభ ఎన్నికల లోనూ గెలుస్తామనే ధీమా కాంగ్రెస్ పార్టీ నేతలకు ఉంది. స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరి తన కుమార్తె కడియం కావ్య ను బరిలో నిలిపారు. బీఆర్ ఎస్ నుండి బిజేపిలోకి చేరిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వరంగల్ బిజేపి ఎంపి అభ్యర్థిగా బరిలో దిగారు. వర్ధన్న పేట అసెంబ్లీ సెగ్మంట్ నుండి ఆరూరి రమేష్ బీఆర్ఎస్ నుండి రెండు సార్లు పోటీ చేసి గెలిచారు. ఈ సారి లోక్ సభ బరిలో నిలిచి గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్లుతున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నుండి హను మకొండ జడ్పి చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ పోటీ చేస్తున్నారు. అయితే వరంగల్ లో పోటీ చేస్తున్న కాంగ్రెస్, బిజేపి అభ్యర్థులు ఇద్దరు బీఆర్ఎస్ నుండి వచ్చిన వారే. దీంతో వీరు మధ్య మాటలు తూటలుగా పేలుతున్నాయి. నువ్వా నేనా అనే రీతిలో మాటల యుద్ధం పెరుగుతోంది. విమర్శలు , ప్రతి విమర్శలు అన్న విధంగా పొలిటికల్ సీన్ మారింది.

### మహబూబాబాద్ ఎవరిదో....

ఇక్కడ నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా పని చేశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి అత్యంత సన్నిహితుడనే పేరు ఉంది. బిజేపి నుండి పోటీ చేస్తున్న అజ్మీరా సీతారాం నాయక్ బీఆర్ఎస్ నుండి ఎంపిగా గెలుపొందారు. బీఆర్ఎస్ నుండి బిజేపి లో చేరి మహబూబాబాద్ నియోజకవర్గ బిజేపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపి అభ్యర్థి మాలోతు కవిత మరోసారి తమ అదృష్టాన్ని పరిక్షించుకుంటున్నారు. ఎవరికి వారే గెలుపే ధ్యేయంగా ముందుకు వెళ్లుతున్నారు.

## ఇది ట్రైలర్ మాత్రమే

మల్హార్, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మూడు నెలలలో పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం విషయంలో ట్రైలర్ మాత్రమే చూపించాం అని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంపెనింగ్ నిర్వహిస్తున్న ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. తమరిని అడిగే నైతిక హక్కు టిఆర్ఎస్ పార్టీ కోల్పోయిందని ఈ సందర్భంగా ఎద్దేవ చేశారు. గడిచిన మూడు నెలలలో 35 ఎం ఎం ట్రైలర్ చూస్తేనే ఇంత భయం ఎందుకని 70 ఎం ఎం లో సినిమా చూపిస్తానని ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీకి చురకలు అందించారు. ఎవరి ప్రలోభాలకు భయపడేది లేదని నాన్న శ్రీపాదరావు ఆశీర్వాదం, దేవుడి దయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అండతో రాష్ట్రంలో మంథని నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తాం అన్నారు. ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. టిఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలు చెబుతూ ఓట్ల కోసం మళ్ళీ వస్తున్నారని, గత పదేళ్ల కాలంలో వారి నిరంకుశ పాలన చూశామన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వ టిఆర్ఎస్ పాలనలో మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురి చేశారని ఇది వారి నిరంకుశ పాలనకు అద్దా పడుతుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావ అని అద్దేవ చేశారు. పెద్ద పెల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలన్నారు.


## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం

## అల్పాహార ప్రసాదం భక్తులకు వితరణ



తొర్రూర్ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ ( సూర్య): తొర్రూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం అల్పాహార విందు కైకార్య సేవలో శాశ్వత శనివారం అల్పాహార ప్రసాదం, వితరణ, శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు గీతా రాజేందర్రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీవారి ప్రసాదం భక్తులకు వితరణ చేశారు ఈ సందర్భంగా నిత్యం శ్రీవారి సేవలో తరిస్తున్న వీరికి ఈ సందర్భంగా ఆలయ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు .వీరికి వీరి కుటుంబానికి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆలయ అర్చకులు ఆశీర్వదిస్తూ స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు ..తదుపరి భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అల్పాహార ప్రసాదం వితరణ చేశారు.. ఈ కార్యక్రమంలో భొవనగిరి .శంకర్, చలువాది.. సత్యనారా,రుణ,దారం. కుమారస్వామి ,తమ్మి రమేష్, తమ్మి.ఉపేందర్. పెరుమాండ్ల. రమేశ్,. ఇమ్మడి రాంబాబు , శ్రీనివాస్ ,చౌడవరపు.రాము, టెంపటి. జగదీష్, తల్లాడ.. హీ రాధ ర్ మధు , భాస్కరాచారి మొగుళ్ళ రవి, రవీంద్రనాథ్, దొడ్డ. శ్రీనివాస్ మరియు భక్తులు వికాస తరంగాలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి జిల్లా బిజెపి నాయకుల పరామర్శ



పర్వతగిరి (ఏప్రిల్ 27 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ గ్రామ మాజీ ఉప సర్పంచ్ జీడి మల్లయ్య గత కొద్ది నెలల క్రితం చనిపోయారు.చనిపోయిన విషయం తెలుసుకొని బిజెపి జిల్లా నాయకులు వచ్చి వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. వర్ధన్నపేట మాజీ ఊౌఅ లు వన్నాల శ్రీరాములు, తక్కలపల్లి రాజేశ్వర్ రావు మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి ఆపదలో అండగా ఉంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు,ఛీట శ్రీధర్,మాజీ ఎంపిటిసి యాలాద్రి, పిచ్చిరెడ్డీ,పిల్లలా రాములు, బత్తినీ దేవేందర్, కమ్మరి సాంబయ్య, ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## నేడు హనుమకొండకు కేసీఆర్ రాక

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్27, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి , బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం ( నేడు ) హనుమకొండ జిల్లా లో పర్యటించ నున్నారు. ఆదివారం సాయంత్రం 5 గంటల కు హను మకొండ జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన రోడ్ షో లో బీఆర్ఎస్ పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కేసీఆ ర్ పాల్గొననున్నారు. ఈ మేరకు పార్టీ నేతలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. కేసీఆర్ హనుమకొండ జిల్లా పర్యటన నేపథ్యంలో శనివారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్, పెట్రోల్ పంప్, హనుమకొండ చౌరస్తా జంక్షన్ లను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ , బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్య క్షులు దాస్యం విన య్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, సంగంరె డ్డి సుందర్ రాజ్ యాదవ్ లు ఏర్పాట్ల ను పరిశీలించారు. రోడ్ షో విజయవంతం చేయడానికి వరంగల్ లోక్ సభ పరిధిలోని అసెంబ్లీ సెగ్మంట్ వారి గా నేతలు , ఇన్చార్జుల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను , ప్రజా ప్రతినిధులను, మాజీ ప్రజాప్రతినిధులు,యూత్ కార్యకర్తలు,నాయకులు,పార్టీ అభిమానులు హనుమకొండ చౌరస్తా కు చేరుకొని రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు.



## బతుకమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సహకరించాలి

పర్వతగిరి (ఏప్రిల్ 27) సూర్య న్యూస్: ప్రఖ్యాత గిన్నిస్ వరల్ రికార్డ్స్ గ్రహీత, సహస్ర మహోత్సవ సమ్రాట్, బతుకమ్మ తల్లి గ్రంథకర్త, విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య వర్ధన్నపేట శాసనసభ్యులు శనివారం ఉదయం హనుమకొండ లోని వారి నివాసంలో ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు.డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం లోని బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో సుమారు 100 కోట్లతో నిర్మించ తలపెట్టిన బతుకమ్మ తల్లి తొలి దేవాలయం నిర్మాణ నిమిత్తమై మే నెలలో అమెరికాలో పర్యటించనున్న వాషింగ్టన్ డిసి వైట్ హౌస్ లో వికాన వారి అంతర్జాతీయ ప్రోగ్రాంలో, డల్లాస్ లో గ్లోబల్ విశ్వకర్మ వారు నిర్వహిస్తున్న కాన్విక్షన్ లో, సియటెల్ లో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఖీఖీఅ) వారు నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహోత్సవాలలో మరియు తదితర తెలుగువారి కార్యక్రమాలలో పాల్గొని బతుకమ్మ తల్లి విశిష్టత విశ్వవ్యాప్తం గావించనున్నారు ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు వారి నివాస గృహంలో డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య అభినందించి అమెరికా పర్యటన విజయవంతం కావాలని బతుకమ్మ తల్లి తొలి దేవాలయ నిర్మాణం వీలైనంత త్వరలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుటకు అన్ని విధాలుగా తెలంగాణ ప్రభుత్వం సహాయ, సహకారం అందిస్తుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో చౌటపెల్లి గ్రామ పూర్వ సర్పంచ్ వంగాల వెంకటేశ్వర్లు వర్ధన్నపేట నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రంలో

## ఎర్లీ చైల్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం

చెన్నారావుపేట ఏప్రిల్ 27 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ అంగన్వాడి కేంద్రంలో ఎర్లీ చైల్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ కవిత మాట్లాడారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు ఆటపాటలతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో విద్యాబోధన జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు వేసవిలో తమ పిల్లల విద్య పట్ల దృష్టి కేంద్రీకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు స్వరూప, సరిత, ఆయాలు జ్యోతి, ఆగమ్మ, జ్యోతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.



# గీసుగొండలో పనిచేయని వీధి దీపాలు

**సూర్య కథనానికి స్పందన**

**గ్రామఅభివృద్ధి కోసం మరమ్మత్తులు చేపట్టాం**

**వీధి దీపాల నిర్వహణ గ్రామ పంచయతి పరిధిలో లేదు**

**గతంలో మాదిరి పంచాయతిలకు**

**వీధి దీపాల నిర్వహణ బాధ్యతలు ఇవ్వాలి**

**పంచాయతి కార్యదర్శి నూనె వేణు ప్రసాద్**

**బిల్స్ చెల్లిస్తే వెంటనే మరమ్మత్తులు చేపడతాం**

**టిఎస్ రెడ్‌కో వరంగల్ జిల్లా ఇంచార్జ్ నరేష్**





గీసుగొండ ఏప్రిల్ 27 :(మేజర్ న్యూస్ సూర్య ): గీసుగొండలో పనిచేయని వీధి దీపాలు ' కథనానికి పంచాయతి సెక్రటరీ నూనె వేణుప్రసాద్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ పాలన ఉన్నందున తాము కొన్ని పనులు చేయలేని పరిస్థితి ఉందని, వీధి దీపాలకు సంబంధించిన నిర్వహణ పనులను గత ప్రభుత్వం టి ఎస్ రెడ్ కో అనే సంస్థకు అప్పజెప్పిందని ఈ పనులను వారు చేయాల్సిందని, గ్రామ పంచాయితికి ఆ పనులు చేసే అధికారం లేదని అన్నారు. అయిన గ్రామ అభివృద్ధి, ప్రజల కోరిక మేరకు తాము వీధి దీపాలకు



మరమ్మతులు చెపిస్తున్నట్లు చెప్పారు.వీధి దీపాలకు సంబంధించిన పనులను గతంలో గ్రామ పంచాయతిలు పనుల నిర్వహణ ఉండేదని ,ప్రస్తుతం వేరే కాంట్రాక్టుకు నిర్వహణ పనులు ఇవ్వడంతో మరమ్మత్తుల్లో ఇబ్బందులు తలెత్తాయని అన్నారు.ఇదే విషయమై టి ఎస్ రెడ్ కో వరంగల్ ఇంచార్జ్ నరేష్ ను వివరణ కోరగ జిల్లా మొత్తం వీధి దీపాలకు సంబంధించిన నిర్వహణ పనులు తామే చేస్తామని ,తమకు16 నెలలకు సంబంధించిన బిల్స్ రాకపోవడంతో పనులు నిలిపివేసినట్లు తెలిపారు.బిల్స్ క్లియర్ చేస్తే వీధి దీపాలకు సంబంధించిన పనులు వెంటనే చేపట్టి మరమ్మత్తులు చేస్తామని అన్నారు.

## కడియం కావ్య విజయం తథ్యం

పర్వతగిరి (ఏప్రిల్ 27) సూర్య న్యూస్: వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయం అయ్యిందని అత్యధిక మెజార్టీ కోసం కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కోరారు, మండలంలోని అన్నారం షరీఫ్ ఎంపిటిసి పరిధిలోని అన్నారం, పెద్ద తండా, ధూప తండా, మొత్యా తండా, రావూర్ గ్రామాల ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం అన్నారంలో నిర్వహించగా వారు పాల్గొని మాట్లాడారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు నాయకత్వం లో వర్ధన్నపేట నియోజకవర్గంలో పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య కు అత్యధిక మెజారిటి అందించాలన్నారు, కడియం కావ్య పర్వతగిరి అడబిడ్డని, తన తండ్రి మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గత నలభై సంవత్సరాల నుండి జిల్లా అభివృద్ధికి కృషి చేసి తనదైన ముద్ర వేసరన్నారు, మండల కేంద్రంలో కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు వెచ్చించి ప్రభుత్వ పాఠశాల, రిజర్వాయర్, సంక్షేమ గురుకులాలు, మార్కెట్ జిల్లా నలుమూలల కు వెళ్ళడానికి డబుల్ రోడ్లు తీసుకొని వచ్చారన్నారు,ఉన్నత చదువులు చదివి కడియం కావ్య తన తండ్రి బాటలో నిస్వార్థంగా ప్రజా సేవ చేయడానికి ముందుకు వచ్చారని , విజయానికి కార్యకర్తలు కృషి చేసి ఆశీర్వదించాలన్నారు, కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల కొమ్ముకాస్తూ కర్షకులను కార్మికుల ను పట్టించుకోకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తుందని, మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను విడగొట్టి అధికారం కోసం కుటిల పన్నగాలు పన్నుతుందని,పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పి దేశాన్ని కపాడుకోవలన్నాను , ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతాజీ సర్వీస్ టీమ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

గీసుగొండ ఏప్రిల్ 27 (మేజర్ న్యూస్ సూర్య) వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్ లో నేతాజి సర్విస్ టీమ్ సహాయ కోశాధికారి మండ సాయి, అమర్నాథ్ ఆధ్వర్యంలో 100 కిలోల పెరుగుతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందర్భంగా నేతాజి సర్విస్ టీమ్ అధ్యక్షులు మొగసాని శంకర్ మాట్లాడుతూ వేసవి కాలంలో శరీర ఉష్ణోగ్రత గణనీయంగా పెరిగిపోవటం వలన వడ దెబ్బ తగిలే అవకాశం ఉంటుందని, వడదెబ్బల వలన భౌతికంగా మాత్రమె కాకుండా, శరీరంలో వివిధ రకాల అవయవాలు మరియు అవయవ వ్యవస్థలు, నాడీ వ్యవస్థ ప్రమాదానికి గురవుతుందని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ఈ వేసవి సమయంలో క్యారెట్ జీలకర్ర కొత్తిమీర కలిసిన చల్లని మజ్జిగ తాగడం వలన శరీరం లోని వేడిని తగ్గించడంతో పాటు విలువైన పోషకాలను అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నేతాజీ సర్వీస్ టీమ్ బరుపాటి అనిల్,చెల్పూరి హరీష్,బిట్ల శివ,బరుపటి రాజు,మండ ప్రణయ్,వినయ్,దశరథ్ పరికి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు



## గిన్నిస్ వరల్ రికారడ్స్ గ్రహీత డా. శాంతి కృష్ణ ఆచార్యను

# అభినందించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట.ఏప్రిల్27(మేజర్ న్యూస్ సూర్య); ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్ రికారడ్స్ గ్రహీత, సహస్ర మహోత్సవ సమ్రాట్, బతుకమ్మ తల్లి గ్రంథకర్త, విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య ని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు. హనుమకొండ లోని నివాసంలో ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు.డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య వర్ధన్నపేట నియోజకవర్గంలో పర్వతగిరి మండలానికి చెందిన బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో సుమారు 100 కోట్లతో నిర్మించ తలపెట్టిన బతుకమ్మ తల్లి తొలి దేవాలయం నిర్మాణ నిమిత్తమై మే నెలలో అమెరికాలో పర్యటించనున్న వాషింగ్టన్ డిసి వైట్ హౌస్ లో వికాన వారి అంతర్జాతీయ ప్రోగ్రాంలో, డల్లాస్ లో గ్లోబల్ విశ్వకర్మ వారు నిర్వహిస్తున్న కాన్వికేషన్ లో, సియటెల్ లో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టిటిఏ) వారు నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహోత్సవాలలో మరియు తదితర తెలుగువారి కార్యక్రమాలలో పాల్గొని బతుకమ్మ తల్లి విశిష్టత విశ్వవ్యాప్తం గావించనున్నారు .ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నివాస గృహంలో డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్యని అభినందించి అమెరికా పర్యటన విజయవంతం కావాలని బతుకమ్మ తల్లి తొలి దేవాలయ నిర్మాణం వీలైనంత త్వరలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుటకు అన్ని విధాలుగా తెలంగాణ ప్రభుత్వం సహాయ, సహకారం అందిస్తుందని ఆయన తెలియజేశారు కార్యక్రమంలో చౌటపెల్లి గ్రామ పూర్వ సర్పంచ్ వంగాల వెంకటేశ్వర్లు వర్ధన్నపేట నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కార్మిక చట్టాలపై ఉక్కు పాదం మోపుతున్న బిజెపిని ఓడిద్దాం

### ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్

### మేడే వేడుకలను జయప్రదం చేయాలని పిలుపు

కేసముద్రం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కార్మికులు సాధించుకున్న చట్టాలపై ఉక్కు పాదం మోపుతున్న బిజెపిని ఓడిద్దామని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ138వ మేడే వేడుకలను జయప్రదం చేయాలని అన్నారు. సంఘటిత,అసంఘటి తరంగ కార్మికులు అనేక సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో సతమత మవుతున్నారన్నారు. కార్మిక హక్కులను, చట్టాలను అనేక పోరాటాల ద్వారా సాధించడం జరిగిందని ఆ చట్టాలను సంస్కరణ పేరుతో పాలకవర్గాలు కాలగర్భంలో కలపాలని చూస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి, కార్మిక చట్టాలను మార్పు చేసి కార్మికుల శ్రమను కేంద్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందని మంద భాస్కర్ ఆరోపించారు. కార్మికులు వీరోచిత పోరాటం ద్వారా, అనేక త్యాగాలు చేయడం వలన 8 గంటల పని దినాలను సాధించుకోవడం జరిగిందని, కార్మిక అమరవీరుల త్యాగాలను కించపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా మార్పు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే, రక్షణ, బీమా తదితర ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్, పెట్టుబడుదారులకు అమ్మడం సిగ్గుచేటు అన్నారు. దేశ ప్రజలకు చెందాల్సిన సహజ సంపదను ఒక్క శాతం ఉన్న ధనవంతులకు అప్పజెప్పడం ఏమిటని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంలో కార్మికులకు పాత్ర కీలకమైంది అన్నారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్ట్. ఔట్సోర్సింగ్, హమాలి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం, సామాజిక భద్రత కల్పించాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పరం చేయడం మానుకోవాలని, కార్మిక చట్టాలను రద్దు చేయకుండా పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని భాస్కర్ కోరారు.

# తొర్రూర్‌లో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ వేడుకలు



**ముఖ్య అతిథి గా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**సిరికొండ మధుసూదనాచారి తెలంగాణ తొలి స్పీకర్**

తొర్రూర్ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూర్. భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం లో భారతర రాష్ట్ర సమితి 23వ వార్షిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ నాయకులు సమక్షంలో కేక్ కట్ చేసి తెలంగాణ అసెంబ్లీ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపినారు. కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ని 23 సంవత్సరాల క్రితం స్థాపించి ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ ఆవిర్భావ కళ సహకారం చేసినాడని, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అలుపెరగని అకుంటత దీక్షతో తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తితో తెలంగాణ కలను నెరవేర్చి రెండు పర్యాయాలు తెలంగాణ ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసినాడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సమితి తెలంగాణ ప్రజల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తుందని అధికారంలో ఉన్న అధికారంలో లేకుండా ఎప్పుడూ ప్రజల కోసం ప్రజల మధ్యనే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి. సీతారాములు, తొర్రూర్. జడ్పిటిసి, మంగళపల్లి .శ్రీనివాస్, తొర్రూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని. శ్రీనివాస్ రావు, డాక్టర్ పొనుగోటి. సోమేశ్వర రావు, కర్నే. నాగరాజు ,, కుర్ర శ్రీనివాస్, మరియు ముఖ్య నేతలు పాల్గొన్నారు

## అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనుల క్షేత్రస్థాయిలో సర్వే

నర్సింహుల పేట ఏప్రిల్ 27 సూర్య మేజర్ న్యూస్. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులను క్షేత్రస్థాయి సర్వే చేశారు.శనివారం మండలంలోని బొజ్జన్నపేట, జయపురం గ్రామాల్లో వేరువేరుగా సంఘ ప్రతినిధి బృందం సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో గ్రామీణ భారతంలో వ్యవసాయ సీజన్ల తర్వాత పనులు లేక అర్ధాకలతో ఉంటున్న వ్యవసాయ కూలీల కోసం ఈ పథకం ప్రారంభించబడిందని తరవాత వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం ఈ ప్రభుత్వ రద్దుకు కుట్ర పన్నింది. ఈ పథకం నిధులను సుమారు 40 శాతం తగ్గించి పూర్తిగా రద్దు చేసేందుకు కుట్ర చేస్తున్నదని దీనిని అడ్డుకునుటకు ఆందోళన పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పథకానికి ఇంకా నిధులను భారీగా పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని వారు అన్నారు.

అలాగే ఈ పథకాన్ని 200 రోజులకు పెంచాలి. ఈ పథకాన్ని వ్యవసాయంగానికి కూడా వర్తింప చేయాలన్నారు.పని ప్రదేశంలో శాశ్వత ప్రాతిపదికన మెడికల్ కిట్టును అందుబాటులో ఉంచి అనుభవజ్ఞుని చేత






ప్రాథమిక చికిత్స అందించాలన్నారు. ఎండలు విపరీతంగా ఉన్నందున పని ప్రదేశంలో కూలీల కొరకు చల్లటి నీటిని, సలువ పందిర్లు( టెంటు) సంబంధిత అధికారులు ఏర్పాటు చేయాలని వారు అన్నారు.కొలతలు లేకుండా రోజుకు 600 రూపాయల కూలీఇవ్వాలని అన్నారు. అలాగే కుటుంబంలో 18 సంవత్సరాల దాటిన వారు ఎంతమంది ఉన్నా అందరికీ జాబు కార్డులు ఇవ్వాలన్నారు. పనిలో ప్రమాదవశాత్తు గాయపడిన, అంగవైకల్యం చెందిన పది లక్షల ప్రమాద బీమా వర్తింపజేయాలన్నారు. దురదృష్టవశాత్తు పనిలో చనిపోతే 50 లక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించాలన్నారు. కూలీలు అకౌంట్లు మారిన వారికి ఇంతవరకు డబ్బులు రావడం లేదు. చేసిన పనికి చెల్లింపులు కూడా సరిగా చేయడం లేదన్నారు. కావున తక్షణమే అకౌంట్లో మారిన వారికి పెండింగ్ బిల్లులు చెల్లించాలని వార వారం పెండింగ్ లేకుండా చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నెల్లికుదురు, నర్సింహులపేట, చిన్నగూడూరు సంయుక్త మండలాల కార్యదర్శి కామ్రేడ్ ఇనుగు అనిల్, పార్టీ సీనియర్ నాయకుడు పల్లెల పాపారావు, ఫీల్ అసిస్టెంట్ పీర్నికి పరుశరాములు ఉపాధి హామీ కూలీలు రామస్వామి, వెంకటయ్య, రాములు, నరసమ్మ, వీరమ్మ, శైలజ,తాటిపాముల జనార్ధన్, బేతమల్ల శ్రీనివాస్, ఇసం పెళ్లి మల్లయ్య, ఇండ్ల సోమయ్య, ఏర్పుల రామచంద్రు, ఇండ్ల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి, పార్లమెంట్ అభ్యర్థి పోరిక

చెన్నారావుపేట ఏప్రిల్ 27 (సూర్య మేజర్ న్యూస్): నూతన వధూవరులను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లు ఆశీర్వదించారు.చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్ సోదరుడు సునీల్-అఖిల ల రిసెప్షన్ వేడుకలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ లు హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదం అందించారు.వారి వెంట పులి అనీల్ కుమార్, పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామ నంద్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి, నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపెల్లి రవీందర్ రావు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, నర్సంపేట మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, వివిధ హోదాల్లో ఉన్న మండల కమిటీ నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, లింగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ రక్షణకై బిజెపిని ఓడించాలి



## సిఐటియు జిల్లా సదస్సులో రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు పిలుపు

మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 27,మేజర్ న్యూస్ (సూర్య): గత పది సంవత్సరాల కాలంలో కార్మిక హక్కులను కాలరాస్తూ, రాజ్యాంగాన్ని ధ్వంసం చేసిన బిజెపిని కార్మిక హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ కోసం పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జగన్నాథం భవనంలో 'పార్లమెంట్ ఎన్నికలు - కార్మిక వర్గం కర్తవ్యం' అనే అంశంపై సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న రాములు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో బిజెపి పాలన మొత్తం బడా సంపన్నుల సేవలో సాగిందని విమర్శించారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి ఎంపీలు, మంత్రులు బహిరంగంగా ప్రకటించడం చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యం నియంతృత్వంగా మారుతుందన్నారు. అనేక త్యాగాలతో కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి బిజెపి కార్మిక హక్కులను కాలరాసిందని తెలిపారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ సంస్థలను బిజెపి ధ్వంసం చేసిందని, ప్రజాస్వామిక హక్కులను హరించిందని వివరించారు. మతం పేరుతో బిజెపి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక దోపిడికి పాల్పడిందని బిజెపిని ఓడించకపోతే దేశం పెను ప్రమాదంలోకి నెట్టబడుతుందన్నారు. హమాలీ, మోటార్, స్ట్రీట్ వెండర్స్ తదితర అసంఘటిత రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయలేదని, స్కీం వర్కర్లని కార్మికులుగా గుర్తించలేదని, కనీస వేతనాలు అమలు చేయలేదని బిజెపి ఓటమే లక్ష్యంగా కార్మిక వర్గం పనిచేయాలని పిలుపునిచ్చారు.సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రసంగిస్తూ మహబుబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో బిజెపిని ఓడించాలని, కాంగ్రెస్ ని గెలిపించాలని కార్మికుల్లో కరపత్రాలు, బుక్ లెట్స్, సదస్సులు, జనరల్ బాడీల రూపాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. మే ఒకటిన మేడేని ఘనంగా నిర్వహించాలని కోరారు.

ఈ సదస్సులో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమ్మెట రాజమౌళి,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్

కేసముద్రం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తెలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు అధ్యక్షతన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే మురళి నాయక్, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల్లో గొప్ప ఆదరణ పొందుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన,నిరుపేద వర్గాల ప్రజల ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు,పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించి పార్టీ అధినేతలు సోనియాగాంధీ,రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వాలని సమావేశానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన జన జాతర సభ అనంతరం కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి పై ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందని,సీఎం,పార్టీపై నమ్మకంతో,అభివృద్ధిలో భాగస్వామ్యమయ్యేందుకు అనేకమంది ప్రజలు,వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షనీయం అన్నారు. దేశంలో మత కల్లోలాలను సృష్టిస్తూ,దేశ ప్రజల మీద భారం విధిస్తూ, నిరుద్యోగ యువతను పట్టించుకోని బిజెపి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే అన్నారు.పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే ఎలాంటి నాయకుడినైనను ఉపేక్షించే ప్రసక్తి లేదని, మన్యత నాయకులు, కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మురళి నాయక్ హెచ్చరించారు.పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్త,నాయకుడికి పార్టీలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,టౌన్ అధ్యక్షులు రావుల మురళి,కల్వల గ్రామ మాజీ సర్పంచ్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మాజీ ఎంపీపీ కదిర సురేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్లు బండారు వెంకన్న, ముదిగిరి సాంబయ్య, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ బండారు దయాకర్, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచలు బట్టు శ్రీనివాస్, డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు,మండల కోశాధికారి చిదురాల వసంతరావు,మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, తౌర్య తండ గ్రామ మాజీ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఓలం రమేష్, పోలేపాక నాగరాజు, మహమ్మద్ అయూబ్ ఖాన్,ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల చరణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నునావత్ రాధ,కాట్రపల్లి ఎంపీటీసీ గుగులోత్ సునీత దస్రూ నాయక్, దన్నసరి ఎంపీటీసీ ధరావత్ బాలు నాయక్, మాజీ ఉపసర్పంచ్ బానోత్ చిన్న వెంకన్న, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, టౌన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నవాజ్ అహ్మద్, నాయకులు సామల నరసయ్య,తండ వెంకన్న, పరాంకుశం శ్రీహరి, యువజన సంఘం నాయకులు అల్లం గణేష్, తోట అఖిల్, యశ్వంత్, జగన్, రషీద్, అరుణ్ తో పాటు పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.



## అల్లం గణేష్ నూతన గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్



కేసముద్రం, ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ నివాసి, యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్ శుక్రవారం తన నూతన గృహప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహించగా శనివారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అల్లం గణేష్ నూతన గృహాన్ని సందర్శించి,శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, అల్లం గణేష్ ఎమ్మెల్యే మురళి నాయక్, భరత్ చందర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో మెరిసిన వివేకవర్ధిని పూర్వ విద్యార్థులు

### విద్యార్థులను సన్మానించిన కరస్పాండెంట్ యాకాంతం గౌడ్



కేసముద్రం ,ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ (సూర్య):ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ పూర్వ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం సన్మానించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో పాఠశాలకు చెందిన చెరుకు యశ్వంత్ 466, కే. రాజు 464, ఎం. సుప్రీంతేజ్ 464, ఎం. రాహిత్య వర్షిని 463, ఐ. అశ్విని 463, బి.నందన్ 462, ఎస్. ధనలక్ష్మి 461, ఎస్. ఆదిత్య 456 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో పోతుగంటి శృతి 987 మార్కులు, ఎస్వీఎస్ శ్రీ చరణ్ 984, బి.రక్షిత 974, కే. వెన్నెల 971లతో రాష్ట్రస్థాయి మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యకాంతం గౌడ్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 27,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని కొమ్ముగుడేం తండా లోని వివాహానికి హాజరై నూతన వధూవరులను తరునిక రాజశేఖర్ లను ఆశీర్వదించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధూపాటి వినయ్ ఈ వివాహ వేడుక కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా

# పటిష్ట చర్యలు తీసుకోవాలి

### నేర విచారణలో జాప్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

### భాదితులకు న్యాయం చేకూర్చాలి

### జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ సూర్య: పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలిసు కార్యాలయంలో శనివారం జిల్లా పరిధిలోని డీఎస్పీలు, సిఐ లు, ఎస్త్సు లతో ఎస్పి కిరణ్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంత గ్రామాల్లోని ప్రజలు నిర్భయంగా ఓటు వేసే వాతావరణం కల్పించాలని, ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని పేర్కొన్నారు. లాంగ్ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని ఎస్పి తెలిపారు. ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి, భాదితులకు న్యాయం చేకూర్చాలని, గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహారించాలని తెలిపారు. జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆయా వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని తెలిపారు.సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్పి కిరణ్ ఆదేశించారు .ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్, సైబర్ క్రైమ్ డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి నారాయణ నాయక్, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్త్సులు పాల్గొన్నారు.



### బిజెపి ఆధ్వర్యంలో పార్లమెంట్

# ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశం

### హాజరైన ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్

కేసముద్రం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇంచార్జీలు,మండల కార్యవర్గ సభ్యుల తో శనివారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ హాజరై మాట్లాడు తూ. .బడుగు, బలహీన, నిరుపేద వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు,కార్యకర్తలు గడపగడపకు తెలియజేసి గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లామాజీ అధ్యక్షుడు వద్దిరాజు రామచందర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి వల్లభు వెంకటేశ్వర్లు, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మాధవపెద్ది శశివర్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గాంతి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రడం వెంకన్న,తుంపిల్ల శ్రీనివాస్, వేముల కొమ్మాల్ రెడ్డి, రామడుగు వెంకటాచారి, బోనగిరి ఉపేందర్, మహమ్మద్ ఖాసీం, లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ,ఎంపీటీసీ వెంకటేష్,కరుణాకర్, నాగయ్య, మధు, ఐలయ్య, తిరుపతి రెడ్డి, శివ ,ప్రేమ్ కుమార్,గోపాల్ రెడ్డి, ఉప్పునూతల రమేష్, మల్యాల రాములు, పి. శ్రీనివాస్,జాటోత్ నరేష్, బండి వెంకన్న,వీరారెడ్డి, వీరభద్ర చారి తదితరులు పాల్గొన్నారు. కాగా కాట్రపల్లి గ్రామానికి చెందిన గుగులోతు హనుమాన్ నాయక్, వెంకన్న ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ సమక్షంలో బిజెపిలో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించినట్లు తెలిపారు.



# జోరుగా గ్రామాల్లో ఉపాధి హామీ పనులు...!





చెన్నారావుపేట ఏప్రిల్ 27 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో జోరుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కొనసాగుతున్నాయి. గత కొద్ది రోజులుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాలలోని చెరువుల వద్ద కూలీలు ఉడికతీత పనులను చేపడుతున్నారు. చెరువు కూడికతీత పనుల్లో భాగంగా నీటి నిల్వ సామర్థ్యం పెంచడం కోసం కూలీలు బంటాలను తీస్తున్నారు. ఈ పంటలలో తీసిన చెరువు మట్టిని కూలీలే ట్రాక్టర్లలో స్వయంగా నింపుతున్నారు. నింపిన మట్టిని వ్యవసాయ భూములు సారవంతం కావడం కోసం గ్రామాలలోని రైతులు ట్రాక్టర్లలో తీసుకువెళ్తూ వ్యవసాయ భూముల్లో పోసుకుంటున్నారు. శనివారం చెన్నారావుపేట గ్రామ శివారులో కోపాకుల ఊర చెరువు వద్ద చెన్నారావుపేట, అక్కల్ చెడ, ఖాదర్ పేట గ్రామాలకు చెందిన కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని ఉపాధి హామీ పనులను చేపట్టారు.

# పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయండి




### వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి

### కేఎంసి సెమినార్ హాల్లో స్వీప్ -2024 కార్యక్రమం

వరంగల్ టౌన్, ఏప్రిల్ 27 ,మేజర్ న్యూస్: మెప్మా సిబ్బంది పోలింగ్ శాతం పెంచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపద్యం లో 15-వరంగల్ లోక్ సభ నియోజక వర్గపరిధి 106-వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబంధించి స్వీప్ అవగాహన కార్యక్రమం లో భాగం గా శనివారం కాకతీయ మెడికల్ కళాశాల సెమినార్ హాల్లో ఆర్ పి లకు అవగాహన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం తేవడానికి కళాజాత బృందాల సహకారం తో ఆట పోటీలు , రంగోలి పోటీలు, మెహందీ, మొగ్గుల పోటీలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విస్తృతం గా ప్రచారం నిర్వహిస్తున్నామని, వీటి అంతిమ ఉద్దేశం పోలింగ్ శాతం పెరగడం కోసమేనని అన్నారు. ఆర్ పి లకు క్షేత్రస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు ఉంటాయని, ఓటరు స్లిప్పులు అందజేసే ప్రక్రియ లో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి వారిని పోలింగ్ కార్యక్రమం లో భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపద్యం లో మెప్మా సిబ్బంది ప్రధానంగా ఆర్ పి లు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) ను ఉల్లంఘించడానికి వీలు లేదని , వివిధ రాజకీయ పార్టీలు నిర్వహించే ఎన్నికల ర్యాలీలలో సమావేశాలు పాల్గొనడానికి అనుమతి లేదని,ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భం గా ఆర్ పి లతో పాటు సమావేశం లో పాల్గొన్న అధికారులు సిబ్బంది చేత ఎన్నికల ప్రతిజ్ఞ నిర్వహింపజేశారు. అంతకు ముందు సెమినార్ హాల్ నుండి మెడికల్ కళాశాల ప్రధాన ద్వార కాకతీయ కళా తోరణం వరకు ఎన్నికల అవగాహన ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో పిడబ్ల్యుడి జిల్లా నోడల్ అధికారి సత్యవాణి, మెప్మా పిడి బద్రు నాయక్, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి కోలా రాజేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసిల్దార్ లు ఇక్బాల్, నాగేశ్వరరావు టి ఎం సి రమేష్, మెప్మా సీఈవోలు తదితరులు పాల్గొన్నారు




## మృతుని కుటుంబానికి చేయూత



కేసముద్రం, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ కు చెందిన కూర గాయలు అమ్ముకుని జీవనం సాగించే షేక్ అబ్దుల్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా అదే గ్రామానికి చెందిన అంతర్యామి సేవా ఫౌండేషన్ బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించేలా మేమున్నాం అని అండగా నిలిచి, రూ.8 లేదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అంతర్యామి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ..తమ గ్రామంలోని నిరుపేదలు కాలం చేసినప్పుడు తమ కష్టంలో నుండి ఎంతో కొంత సహాయం చేస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తమకు ఆత్మ సంతృప్తినిస్తుందని అన్నారు. గ్రామంలో ఇలాంటి సుహృద్భావ వాతావరణం నెలకొల్పి, ఇలాంటి గొప్ప కార్యక్రమంతో ముందుకు వచ్చినందుకు గ్రామస్థులు ఫౌండేషన్ నిర్వాహకులని అభినందిస్తున్నారు.

## అదుపుతప్పి బోల్తా పడిన కారు

### ఒకరికి తీవ్ర గాయాలు



చెన్నారావుపేట ఏప్రిల్ 27 (సూర్య మేజర్ న్యూస్): అదుపుతప్పి కారు బోల్తా పడిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... చెన్నారావుపేట నుండి ఓ వ్యక్తి కారులో మహబూబాబాద్ జిల్లా గూడూరుకు పాపయ్యపేట గ్రామం మీదుగా వెళుతుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాద వశాత్తు కారు రోడ్డు పక్కన బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలించినట్లు తెలిపారు.

### అత్యధిక మెజార్టీతో బలరాం నాయక్‌ను గెలిపించుకోవాలి



గూడూరు ఏప్రిల్ 27 మేజర్ న్యూస్ (సూర్య ): అత్యధిక మెజార్టీతో బలరాం నాయక్ ను గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టే వెంకన్న అన్నారు శనివారం రోజున మండల అధ్యక్షుడు చిట్టే వెంకన్న ఆధ్వర్యంలో గడప గడప కు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని సీతానగరం భూపతి పేట వెంగంపేట గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రచారాన్ని నిర్వహించారు వెంగంపేటలో పని కి ఆహార పథకంలో భాగంగా పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వారితో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల గూర్చి చిట్టే వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినటువంటి ఆరు పథకాలు ప్రజల్ని ఆకట్టుకుంటుందని నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల పని చేయాలని కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఆదరణ ఉంటుందని పోరిక బలరాం నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి ప్రదీప్ రెడ్డి మండల నాయకులు బొల్లి కొండ మధు కొమ్మాలు రమేష్ శ్రీపాల్ రెడ్డి సతీష్ మహేందర్ చంటి కిషన్ గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు




## ఎమ్మెల్సీ ఉప ఎన్నికను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

### హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శనివారంహనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిమిత్తం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటికే తుది ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల జాబితాను పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆమోదం పొందిన హనుమకొండ జిల్లా పరిధిలోని పోలింగ్ కేంద్రాల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. పోలింగ్ కేంద్రాలకు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి సూచనలు, సలహాలు, అభ్యంతరాలను కోరారు. సమావేశం లో పరకాల, హనుమకొండ ఆర్డీవోలు నారాయణ, వెంకటేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, డీటీ రామకృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్, ప్రవీణ్ కుమార్, రజినీకాంత్, మణి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి

### పరకాల వ్యవసాయ మార్కెట్‌లో మేడే పోస్టర్ ఆవిష్కరణ




పరకాల, ఏప్రిల్ 27, సూర్య న్యూస్: మేడేను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్ముల రాంమూర్తి, జిల్లా నాయకులు ఇల్లందుల రాములు, పరకాల డివిజన్ నాయ కులు లంకదాసరి అశోక్ లు పిలుపు నిచ్చారు. శనివారం పరకాల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణ లో మేడే పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న 8 గంటల పని దినాలు నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో సాధించుకున్న కార్మికుల హక్కులను కాల రాస్తు ఉన్నత వర్గాల కు మేలు చేసే విధంగా చట్టాలను మారుస్తున్నారని అన్నారు. 44 చట్టాలను 4 కోడ్ లుగా విభజించి 12 గంటల పని దినాన్ని కార్మికుల పై మోపటాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు రాబోయే రోజులలో తగిన బుద్ధి చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరకాల డివిజన్ అధ్యక్షులు లంకదాసరి అశోక్, అయిలయ్య, శంకర్, యాదగిరి, రవి, భద్రయ్య, ఖాన్, శంకర్, మైసయ్య త దితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపికి ఓటు అడిగే నైతిక హక్కులేదు

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: తెలంగాణలో బిజెపి కి ఓటు అడిగే నైతిక అర్హత హక్కు లేదని మాజీ ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం కడియం శ్రీహరి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యతో కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కడియం శ్రీహరి మాట్లాడుతూ పదేళ్ల లో కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం ప్రజల ఆదాయం రెట్టింపు చేస్తామని , ఏడాది కి రెండు లక్షల చొప్పున రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని హామీలు ఇచ్చి మోసం చేశారని చెప్పారు. గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండి తెలంగాణ కు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ఒక స్పష్టమైన ప్రణాళికను సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని చెప్పారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 7 నియోజకవర్గాల అభివృద్ధి ప్రణాళికను మీ ముందు పెట్టబోతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ కు బిజెపి వ్యతిరేకం కాబట్టే విభజన హామీలను అమలు చేయడం లేదన్నారు. బిజెపి పాలనలో నిరుద్యోగం పెరిగిందని, ఉపాధి అవకాశాలు లేవని చెప్పారు. మోదీ పేద వర్గాల పై పగతో బడుగు వర్గాల పై కక్ష తో దేశ సం పద ను ఆదాని అంబానీలకు దోచి పెడుతున్నారని తెలిపారు.




### కాళేశ్వరం బ్యారేజ్‌లో పిల్లర్లు కుంగి పోవడానికి కేసీఆర్ బాధ్యత వహించాలి...

కాళేశ్వరం బ్యారేజ్‌లో పిల్లర్లు కృంగి పోవడానికి కేసీఆర్ బాధ్యత వహించాలని కడియం శ్రీహరి అన్నారు.ఆయన కుర్చీ వేసుకొని నీళ్ల వదిలితే కుర్చీతో పాటు ఆయన కూడా కొట్టుకు పోతారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కామన్ అన్న కేసీఆర్ అధికారులను బలి చేశారని, తన సామాజిక వర్గానికి చెందిన అధికా రులను ఇరికించారని చెప్పారు. కేసీఆర్ ప్రమేయం లేకుండానే వాళ్ల ఫోన్ ట్యాపింగ్ చేశారా అని ప్రశ్నించారు. డొంక తిరుగుడు మాటలు మాట్లాడవద్దని చెప్పారు. హరీష్ రావు రాజీనామా డ్రామా ఆయ న పక్కా డ్రామా మాస్టర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన సవాల్ కు కట్టుబడి ఉన్నారని , నాబిడ్డ ఎంపిగా గెలిచిన తరువాత ఇదే మంద కృష్ణ నా ఇంటికి వచ్చి దండం పెడతాడని చెప్పారు. తెలంగాణ అంటేనే విప్లవాల పురిటి గడ్డ వ వామ పక్ష భావజాలాలు కలిగిన గడ్డ అన్నారు. మే 13న కాంగ్రెస్ కు ఓటు వేసి బిజెపి కి బుద్ధి చెప్పాలని కడియం శ్రీహరి అన్నారు.

# పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి




### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27, మేజర్ న్యూస్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను జూన్ లో పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై జిల్లాలోని ఆయా మండలాల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, ఏఈలు, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఆయా మండలాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడుతున్న, చేపట్టనున్న అభివృద్ధి పనులపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయా పనుల పురోగతి పై అధికారులతో సమీక్షించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పాఠశాలల్లో మైనర్ రిపేర్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో విద్యుత్, టాయిలెట్స్, ఇతర పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. మే 20వ తేదీలోగా పాఠశాలల్లో మైనర్ రిపేర్లు పూర్తి కావాలన్నారు. మైనర్ రిపేర్లను గడువు లోగా పూర్తి చేస్తే పెయింటింగ్ అనంతరం జూన్ 10నాటికి అంతా సిద్ధం చేయాలని సూచించారు. పాఠశాలల్లో చేపట్టే పనుల్లో నాణ్యతగా గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాసరావు, సీపీవో సత్యనారాయణ రెడ్డి, డీపీవో నాగేశ్వర్ రావు, మున్సిపల్ ఈఈ రాజయ్య, బీసీ వెల్ఫేర్ డీడీ రామ్ రెడ్డి, మైనారిటీ వెల్ఫేర్ డీడీ మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

